ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు

కరువు సహాయక చర్యల్లో కేంద్ర సర్కారు నిర్లక్ష్యం

మోడీ సర్కార్‌పై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి

వరికి రూ.30 వేలు, వాణిజ్య పంటలకు రూ.50 వేలివ్వాలి

ఈ నెల 10న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు :

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఖమ్మం-నల్లగొండ-వరంగల్, మహబూబాబాద్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ కూనంనేని సాంబశివరావు ప్రకటించారు. తెలంగాణలో తీవ్ర కరువు పరిస్థితులున్నా కరువు సహాయ చర్యలు చేపట్టడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. నిధుల విడుదల కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కరువు సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కరువు ప్రాంతాల్లో సీపీఐ నాయకులు తప్ప మరెవ్వరూ సందర్శించలేదని తెలిపారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం ఇప్పటికే 12.5 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయనీ, అంతకంటే ఎక్కువ విస్తీర్ణంలో రైతులు ఆసలు పంటలే వేయలేని పరిస్థితి నెలకొందని చెప్పారు. రైతులు, వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలు అడుగిన సమగ్ర సహాయక ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.



పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని రూ.25 వేల కోట్ల కరువు సహాయక నిధులను కోరినా స్పందించకపోవడం దారుణమన్నారు. పంటలు సాగు చేయని రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున ఇవ్వాలని కోరారు. కరువు ప్రభావంతో ఉపాధి కోల్పోయిన పేద కుటుంబాలకు ఐదు నుంచి ఆరు నెలల పాటు నెలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక భృతి అందించాలనీ, పశుగ్రాసం, ఆహార ధాన్యాలు, 14 రకాల నిత్యావసర సరుకులను చౌక దుకాణాల ద్వారా తక్షణమే పంపిణీ చేయాలని విన్నవించారు. పంటల బీమా పథకం లేకపోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.

కరువు, రైతాంగ సమస్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రైతుల సమస్యలు, కరువు నివారణ చర్యలు, కేంద్రం నుంచి అందించే ఆర్థిక సహాయంపై ఆయన ఒక్క ప్రకటన కూడా చేయలేదని విమర్శించారు. బీజేపీ పాదయాత్ర రాజకీయ ప్రయోజనాల కోసం చేపట్టిన కార్యక్రమం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తొలగించిన ఓట్లకు సంబంధించిన పూర్తి జాబితాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

విధి నిర్వహణలో ప్రమాదానికి గురై ఆర్టీసీ మహిళా ఉద్యోగి చనిపోవడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత మహిళకు సరైన వైద్యం అందించకపోవడం, మెరుగైన వైద్య సదుపాయాలను అస్పత్రికి తరలించక పోవడం వలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ఆర్టీసీ అధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకోవాలని కోరారు. మృతురాలి కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లను పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. తెలంగాణలోని అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సీఎంను కోరామన్నారు. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గతంలో అనేక రాజకీయ, సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించిన వారు విద్యార్థి సంఘాల నుంచే ఎదిగారని గుర్తుచేశారు. సూదానీలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యులు వీఎస్.బోస్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ పాల్గొన్నారు.

డీఎల్‌సీ మెగా క్యాంప్

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో నిర్వహణ

నవతెలంగాణ-హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే, ఫ్యామిలీ పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్త డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ మెగా క్యాంపును నిర్వహించింది. గురువారం నికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో ఈ క్యాంపును చేపట్టింది. లైఫ్ సర్టిఫికేట్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించడంపై అవగాహన కల్పించడం, ఉద్యోగ విరమణ చేసిన రైల్వే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం ఈ క్యాంప్ యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ మెగా క్యాంపులో దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్ సిద్ధార్థ కటి, చీఫ్ వర్క్‌సన్ ఆఫీసర్ (ఇండస్ట్రియల్ రిలేషన్స్) ఎస్. రమణారెడ్డి, పర్సనల్, అకౌంట్స్ విభాగాల రైల్వే అధికారులు, ఆల్ ఇండియా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ ప్రతినిధులు, వివిధ బ్యాంకుల అధికారులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు పాల్గొన్నారు. ఇదే సమయంలో, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మూడు డివిజన్లైన సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లతో పాటు వివిధ వర్క్‌షాప్‌లు, ఇతర యూనిట్లలో కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ శిబిరాలు నిర్వహించాయి. అయా ప్రాంతాల్లోని పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లకు సౌకర్యం కల్పించడంతో పాటు, ఉద్యోగ విరమణ చేసిన రైల్వే ఉద్యోగులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారానికి ఈ శిబిరాలు దోహదపడ్డాయి. సభికులనుద్దేశించి సిద్ధార్థ కటి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్ 5.0 అనేది విశేష ప్రాధాన్యత కలిగిన కార్యక్రమమని చెప్పారు. డిజిటల్ వేదికల ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను సులభంగా సమర్పించుకునే అవకాశం కల్పించడం ద్వారా పెన్షనర్లకు మరింత సౌకర్యాన్ని, భరోసాను అందించడం లక్ష్యమని తెలిపారు. పెన్షనర్ల సమస్యలను, వారి అవసరాలను రైల్వే యాజమాన్యం దృష్టికి తీసుకువస్తున్న రైల్వే పెన్షనర్ల సమాఖ్యలు, సంఘాల ప్రతినిధులు చురుకైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ ప్రచార కార్యక్రమం కేవలం డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణకే పరిమితం కాకుండా, పెన్షనర్లు తమ ఇంట్ల వద్ద నుంచే డిజిటల్ సేవలను సులభంగా పొందేందుకు అవసరమైన డిజిటల్ అనుసంధానత, అందుబాటును మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. సిద్ధార్థ కటి ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాన్ని సజావుగా, సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, పెన్షనర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను సమర్పించుకునేందుకు విశేష కృషి చేస్తున్న పర్సనల్, అకౌంట్స్ విభాగాలను ప్రత్యేకంగా అభినందించారు.



VINTAGE COFFEE AND BEVERAGES LIMITED

CIN: L15100TG1980PLC161210

Regd. Office: Vintage Coffee House, #124, No. 1-80/1/L/124/401, Diamond Hills, Lumbini Avenue, Gachibowli, Hitech City, Hyderabad, Telangana, 500032

Web: https://vcbl.coffee/ Email id: cs@vintagecoffee.in

30-09-2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ వార్షికం కొరకు ఆడిట్‌చేయబడిన అర్ధిక ఫలితాల సారాంశం

30-09-2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ వార్షికం కొరకు ఆడిట్‌చేయబడిన అర్ధిక ఫలితాలు బోర్డు అఫ్ డైరెక్టర్ల ద్వారా ఇవ్వబడింది,04-11-2026 తేదీన నిర్వహించిన వారి యొక్క సమావేశంలో పరిగణించబడినవి మరియు సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్చేంజ్‌తో దాఖలుచేయబడిన త్రైమాసిక మరియు సంవత్సర ముగింపు ఆడిట్ చేయబడిన ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్చేంజ్ వెబ్‌సైట్ https://vcbl.coffee/wp-content/uploads/2026/11/BMOUTCOME4112026.pdf వద్ద కూడా పొందవచ్చును, వీటిని దిగువ పేర్కొన్న క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా పొందవచ్చును.

(రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2026 (ఆడిటేచేయనివి)	వార్షికం యొక్క అంతిమ (ఆడిటేచేయనివి)	సంబంధిత 31 నెలలకు 30-9-2025 (ఆడిటేచేసినవి)
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	22,297.49	38,397.28	13,561.03
2.	కాల వ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మిగతా పన్ను మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బదలంకు ముందు)	3,796.77	6,584.78	1,979.16
3.	పన్నుకు ముందు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బదలం తరువాత)	3,796.77	6,584.78	1,979.16
4.	పన్ను తరువాత నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ బదలం తరువాత)	2,805.76	4,884.93	1,783.24
5.	కాలవ్యవధి కొరకు మొత్త సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కుమ్ములేటివ్ లాభం/(నష్టం) పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	2,805.76	4,884.93	1,783.24
6.	ఈక్విటీ వాటా మూలధనం	14,648.84	14,648.84	14,443.84
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ...../- రొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)			
	1. బేసిక్:	1.92	3.34	1.23
	2. డైల్యూటెడ్:	1.92	3.34	1.23

For Vintage Coffee and Beverages Limited

సం/-

బాలక్రిష్ణ తాటి

హైర్‌క్ట& మేనేజింగ్ డైరెక్టర్

DIN: 02181095

ప్రదేశం: హైదరాబాద్

తేది:04-11-2026

వ్యవసాయ వర్సిటీ వీసీపై చర్యలు తీసుకోవాలి

మాజీమంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిం దని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి హోం మంత్రిగా ఉన్నా, మహిళలపై నేరాల సంఖ్య అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయని అందో ళన వ్యక్తంచేశారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవ సాయ విశ్వవిద్యాలయంలో ఓ మహిళా ప్రొఫెసర్‌పై పీసీ లైంగిక వేధింపులకు పాల్పడు తుంటే చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. డీజీపీ నుంచి గవర్నర్ దాకా ఫిర్యాదు చేసినా ఇంకా ఎఫ్ఐ ఆర్ నమోదు కాలేదన్నారు. ఫిర్యాదు చేసి పది రోజులవుతున్నా ఆమెకు న్యాయం జరగలేదని చెప్పారు. ఆమెను వేధేవీసీకు ఐదిలే చేయడంతో పాటు, పీసీ మనుషులు ఆమె కుటుంబాన్ని బెదిరిస్తున్నారని చెప్పారు. ఈ వ్యవహారంపై ఉన్నత స్థాయి కమిటీ విచారణ జరపాలనీ, మహిళా ప్రొఫెసర్‌కు న్యాయం జరగాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సీ టీగల్ నెల్ ప్రవీణి లలిత రెడ్డి, బీఆర్ఎస్వీ ఉపాధ్యక్షుడు తుంగ బాల తదితరులు పాల్గొన్నారు.

ఆధార్‌కు బదులుగా ఓటర్ ఐడీ నిబంధన వద్దు

సంక్షేమానికి నిరుపేదలను దూరం చేయొద్దు : సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : సంక్షేమ పథకాల చెల్లింపులకు ప్రామాణికగా ఆధార్‌కు బదులుగా ఐయిమెట్రిక్‌ను, ఓటర్ ఐడీ (ఎపిక్)ను తీసుకు వస్తామంటూ పంచాయితీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ చేసిన కేంద్ర ప్రభుత్వ ప్రకటనను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. గ్రామీణ పేదలపై ఇది మరో దాడి అని వ్యాఖ్యానిం చింది. ఈ మేరకు పొలిట్ బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. గ్రామీణ ఉపాధి చట్టాన్ని వ్యవసాయ కార్మికులకు బయో మెట్రిక్‌ను ప్రామాణీకరించడం ఏ విధంగా ప్రయోజనం కలిగిస్తుందో ఇప్పటికే పదే పదే రుజువైంది. చాలామంది వృద్ధులైన మహిళా కార్మికులకు వారి కనురెప్పల (ఐరిస్)ను యంత్రాలు గుర్తించడంలో విఫలం కావడంతో వారికి అందాల్సిన ప్రయోజనాలు అందలేదు. అలాగే శారీరక శ్రమచేసే కూలీలకు కూడా వారి అరిగిపోయిన వేలిముద్రలను బయో మెట్రిక్ వ్యవస్థ సరిగా పోల్చుకోలేపోవడంతో వారిని కూడా మినహాయిస్తున్నారు. ఈ-కైవైసీ స్మార్ట్ ఫోన్లు అవసరమవుతున్నాయి. చాలామంది గ్రామీణ కుటుంబాలకు అటువంటి ఫోన్లు ఉండవని పొలిట్‌బ్యూరో పేర్కొంది.



ఆధార్‌ను తప్పనిసరి చేయబోమని గతంలో ప్రభుత్వం సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చింది. కానీ సంక్షేమ పథకాలన్నింటిలోనూ దాన్ని రహస్యంగా విధించే ప్రయత్నం జరుగు తోంది. కానీ, లోపరహితమైన దిగా గొప్పగా చెప్పుకున్న ఆధార్‌ని ఇప్పుడు ప్రభుత్వమే వక్కుణించి బయోమెట్రిక్‌ను తోందని సీపీఐ(ఎం) విమర్శించింది.

ఓటింగ్ హక్కులపై సర్జికల్ దాడిగా, మూకుమ్మడిగా ఓటు హక్కులను తొలగించే దుకు ఒక పద్ధతి ప్రకారం సాగే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియతో పాటే దీన్ని కూడా చూడాల్సి వుంది. ఇప్పటికే 13.48కోట్ల మందికి పైగా ఓటర్లను తొలగించారు. వీరిలో వెనుకబడిన కమ్యూనిటీలు, ముస్లింలు, మహిళలు, ఆర్థికంగా వర్గాలకు చెందినవారు ప్రధానంగా ప్రభావితులయ్యారని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

ఇప్పుడు, సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీ కావాలనడం వల్ల పేదలకు మరింతగా దూరమ వుతాయి. ఇప్పటికే, నర్ ద్వారా పేర్లు తొలగించ బడ్డాయనే సాకుతో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్, ఇతర ప్రయోజనాలను నిరాకరిస్తున్నాయి. ఓటర్ జాబితాలో పేరు లేకపోయినంత మాత్రాన అది సామాజిక సంక్షేమ అర్హతలను ప్రభావితం చేయరాదన్న సుప్రీం కోర్టు రూలింగ్‌ను ఇది స్పష్టంగా ఉల్లంఘించడమేనని సీపీఐ(ఎం) పేర్కొంది.

ఈ ఎత్తుగడలన్నీ కూడా మెజారిటీ ప్రజలకు ప్రయోజనాలు అందకుండా నిరాకరించేం దుకు కట్టుబడ్డట్టుగా జరుగుతున్న ప్రయత్నంగా కనిపిస్తున్నా యని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గ్రామీణ నిరుపేదలకు అందుబాటులో లేని సాంకేతిక లేదా పత్రాలు కావాలని షరతులు విధించకుండా సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీ కాకుండా ఇతర ప్రత్యామ్నాయాలను అందజేయాలని కోరింది.

విద్యాసంస్థలకు ఫైర్ ఎన్ఓసీ నిబంధనలు సరళీకరణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని విద్యాసంస్థలకు అగ్నిమాపకశాఖ నిరంతర్యంతర పత్రాల (ఎన్ఓసీ) జారీ నిబంధనలను సరళీకరించినట్లు తెలంగాణ అగ్నిమాపక, విపత్తు స్పందన, అత్యవసర సేవలు, పౌర రక్షణ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ తెలిపారు. విద్యాసంస్థల నిర్మాణ భవన నిబంధనలను పాటించడంలో ఎదురొంటున్న వాస్తవిక ఇబ్బందులను పరిష్కరించడంతో పాటు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర భవన వినియోగదారుల భద్రతకు అవసరమైన అగ్ని నివారణ, ప్రాణ భద్రత, అత్యవసర తరలింపు చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం ఈ మార్గదర్శకాల ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల యాజమాన్య సంఘాల నుంచి అందిన వినతులపై ఫాగస్యామూలతో చర్చించి సవరించిన మార్గదర్శకాలు రూపొందించామన్నారు. సవరించిన నిబంధనల ప్రకారం విద్యాసంస్థల ప్రాంగణాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను పరిగణనలోకి తీసుకుంటారు. అదనపు ఖాళీ స్థలాలను ఏర్పాటు చేయాలని తప్పనిసరిగా కోరదు. నిర్దేశిత సెట్‌బ్యాక్‌లు తక్కువగా ఉన్న సందర్భాల్లో, పక్కనే రహదారి లేని వైపు ఆగ్ని వ్యాప్తిని నిరోధించేందుకు ప్రత్యామ్నాయ చర్యగా వాటర్ కర్టెన్లు ఏర్పాటు చేయాలి. నాలుగు వైపుల నుంచి అగ్నిమాపక నీటిని అందించే ఫైర్ బ్రిగేడ్ ఇన్‌లెట్‌లను కూడా ఏర్పాటు చేయాలి. ఇప్పటికే ఉన్న విద్యాసంస్థల భవనాల్లో రెండో మెట్ల మార్గం ఏర్పాటు చేయాలి. భవనాల ఎత్తు, నిర్మాణ స్వరూపాన్ని బట్టి అవసరమైన అగ్ని, ప్రాణ భద్రతా చర్యలను నిర్దేశిం చారు. వీటిలో భాగ అగ్నిమాపక పరికరాలు, వర్తించే చోట రసాయన ప్రయోగ శాలలు, కంప్యూటర్ ప్రయోగశాలలు, సర్వర్ గదుల్లో మాడ్యులర్ స్ప్రింక్లర్లు, ప్రథమ చికిత్స హోస్ రీల్స్, చేతితో నిర్వహించే ఎలక్ట్రానిక్ ఫైర్ అలారం వ్యవస్థలు, డౌన్‌కమర్లు, పైకప్పుపై అగ్నిమాపక నీటి నిల్వ ట్యాంకులు, పంపులు ఉన్నాయి. అయా భవనం వర్గీకరణకు అనుగుణంగా నిరంతర నిబంధనలను పాటించాలి.

అగ్నిమాపక పరికరాలతో పాటు మెట్ల మార్గాలు, కారిడార్లు, బయటకు వెళ్లే ద్వారాలు, అత్యవసర మార్గాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలి. బయటకు వెళ్లే ద్వారాలు అత్యవసర తరలింపు దిశలో తెరుచుకునేలా ఉండాలి. అత్యవసర లైటింగ్, వెలుగు, ఓకేటలీసూ కనిపించే ఎగ్జిట్ సూచికలను ఏర్పాటు చేయాలి. అగ్నిమాపక నీటి నిల్వలను నిరంతరం అందుబాటులో ఉంచాలి. అత్యవసర తరలింపు ప్రణాళికలు, అత్యవసర సంప్రదింపు నంబర్లు, అగ్ని భద్రతా సూచనలను ప్రముఖ ప్రదేశాల్లో ప్రదర్శించాలి. నిర్దేశించిన విధంగా పాఠశాల భద్రతా సలహా కమిటీలు, పాఠశాల అగ్ని భద్రతా కార్యాచరణ బృందాలను ఏర్పాటు చేయాలి. అత్యవసర స్పందన ప్రణాళికలు, అగ్ని భద్రతా పుస్తకాలు రూపొందించాలి. సిబ్బందికి శిక్షణ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఫైర్ ఎన్ఓసీ కోసం దరఖాస్తు చేసుకునే ముందు విద్యాసంస్థల యాజమాన్యాలు వర్తించే అన్ని నిబంధనలను పాటించాలి. సంబంధిత ప్రభుత్వ శుత్వర్యుల ప్రకారం ప్రస్తుతం అమల్లో ఉన్న స్వీయ ధ్రువీకరణ విధానాన్ని ఈ సవరించిన మార్గదర్శకాలు పరిమితం చేయబోమని స్పష్టం చేశారు. ఈ నిబంధనల ప్రకారం జారీ చేసే అక్యుపెన్సీ ఎన్ఓసీ మాదిరిగా పాటు చెల్లుబాటులో ఉంటుంది. గడువు ముగియడానికి రెండు నెలల ముందే యాజమాన్యాలు నిర్దేశిత విధానంలో, వర్తించే రుసుము చెల్లించి పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకోవాలి. సవరించిన మార్గదర్శకాలు 2026 నవంబరు 10వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వివరించారు.

VIJAYA DIAGNOSTIC CENTRE

VIJAYA DIAGNOSTIC CENTRE LIMITED

CIN: L85195TG2002PLC039075

Regd. Office: 6-3-883/F, FPA Building,

Near Topaz Building, Punjagutta, Hyderabad - 500082, Telangana, India.

Phone: 040-23420411 | E-mail: ir@vijayadiagnostic.in | Website: www.vijayadiagnostic.com

30 సెప్టెంబర్, 2026తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ అర్ధిక ఫలితాల యొక్క సారాంశం

ఆడిట్ కమిటీ యొక్క ప్రతిపాదనల ఆధారంగా మరియు విజయా దయాగ్నస్టిక్ సెంటర్ లిమిటెడ్ ("**ద కంపెనీ**") యొక్క బోర్డు అఫ్ డైరెక్టర్ల యొక్క సమ్మతిగా 03,నవంబర్, 2026 తేదీన నిర్వహించిన వారి యొక్క సమావేశంలో 30,సెప్టెంబర్, 2026తో ముగిసిన రెండో త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి సంబంధించి ఆడిట్ చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ అర్ధిక ఫలితాలు ఆమోదించబడినవి.

సైన పేర్కొన్న అర్ధిక ఫలితాలతో పాటుగా పరిమితి సమీక్షతో పాటుగా దివేదికను కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.vijayadiagnostic.com/investors/financial-results వద్ద పొందవచ్చును మరియు దీన్ని పొందేందుకు వీలుగా దిగువ పేర్కొన్న క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను యాక్టివ్ చేయాల్సిందిగా కోరడమైనది.

బోర్డు అఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున

Vijaya Diagnostic Centre Limited

విజయా దయాగ్నస్టిక్ సెంటర్ లిమిటెడ్

సం/-

ఎస్ సుధీరా రెడ్డి

మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఒ

DIN: 00263618

ప్రదేశం: హైదరాబాద్

తేది:04, నవంబర్,2026

డీప్‌టెక్ ఆవిష్కరణలకు ప్రాధాన్యత

'ఫిక్కి' శతాబ్ది వేడుకల్లో

డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

డీప్‌టెక్ రంగంలో పరిశోధనలు, అవిష్కరణలు అనేవి ప్రోత్సహిస్తూ వాటిని ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పులు తీసుకొచ్చే ఉత్పత్తులు, సేవలుగా తీర్చిదిద్దడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసినప్పుడే సాంకేతిక అవిష్కరణలకు నిజమైన సార్థకత లభిస్తుందన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యసాధనలో సాంకేతిక అవిష్కరణలు కీలకపాత్ర పోషిస్తాయని చెప్పారు. బేగంపేట లోని ఐటీసీ కాకతీయ హోటల్‌లో బుధవారం నిర్వహించిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) శతాబ్ది వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఫిక్కీ చైర్మన్ వీవీఆర్ రాజు, అధ్యక్షురాలు కేకే మహేశ్వరి, మాజీ అధ్యక్షురాలు, అపోలో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ క్యూర్, ప్యూర్, రేర్ థీమ్స్ గురించి వివరించారు. 2034-35 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పరిశ్రమలకు అనుకూలమైన విధానాలను రూపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను ఆయన వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.

తుమ్మిడిహెట్టిని 152 మీటర్ల ఎత్తుకు శంకుస్థాపన చేయాలి

బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం శంకుస్థాపన చేయాలని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి టి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఆల్మట్టిని కర్ణాటక ప్రభుత్వం అనుసరించిన వ్యూహాన్నే తుమ్మిడిహెట్టిపై తెలంగాణ ప్రభుత్వం అనుసరించాలని అన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో ఎంత ఎత్తుకు ఒప్పందం కుదిరితే దానికి కట్టుబడి ఉండాలని సూచించారు. దీనిఆర్ లేకుండా మహారాష్ట్ర సీఎంతో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై చర్చలకెందుకు పోయారని ప్రశ్నించారు. ఎల్‌నినోపై దృష్టిపెట్టడం లేదని, కరువునను ఎదుర్కొనేందుకు కార్యాచరణ లేదు కానీ ముంపునకు సంబంధించి మహారాష్ట్ర జాయింట్ అకౌంటింలో దబ్బులు వేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆశ్చర్యం కలుగుతోందని అన్నారు. జాబ్ కార్డులు ఉన్న ఒంటరి 12 వేల చొప్పున సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత కురువ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

వర్సిటీ బోధనేతర సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో దశాబ్దా లుగా సేవలందిస్తున్న బోధనేతర సిబ్బంది న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావు కోరారు. తమ హక్కుల రోడ్డెక్కాల్సి రావడం అత్యంత బాధాకరమన్నారు. బుధవారం ఓయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదుట ఓఏఎస్ అమలు, సర్వ